శ్రీ రమణ జ్యోతి — Sri Ramana Jyothi
జనవరి 2022 — January 2022

ఈ సంచికలో ... IN THIS ISSUE ...


1. డా॥ కే.యస్. గారి 90వ ప్రవచనం — డా॥ వి. రామదాస్ మూర్తి 3
2. శ్రీ భగవాన్ రమణమహర్షి స్మృతులు (శ్రీ దేవరాజ ముదలియార్) — జి. శ్రీహరిరావు 11
3. శ్రీ భగవాన్ రమణ మహర్షి భక్తాగ్రేసరులు — మల్లాది ఫణిమాల 20
4. ఆత్మానుభవం — దోనెపూడి వెంకయ్య 24
5. Stay Humble: Don't Ask God for Anything — Dr. K. Subrahmanian 30
6. Kavyakantha's *Chatvarimsat* — V. Krithivasan 35
7. The Greatest Siddhi — Shankaracharya 39
8. *Prarabdha* and Gratefulness — N.S. Ramamothan 42
9. Na karmanana ... — A.W. Chadwick 44
10. No Mirror Can Ever Shave — C.K. Anavema Reddy 46
11. The Nayanmaars - Maanakkanjaara 48
12. How I came To Bhagavan 49


**Events in Sri Ramana Kendram in January 2022**

1. Satsang - Every Sunday - 9.00 - 10.45 a.m.
2. 3rd Sunday - Meditation - 9.00 - 10.45 a.m.
3. 17th - Punarvasu Satsang - 6.30 - 7.30 p.m.
4. 11th - Dr. K.S. Remembrance Day

(Devotees may please note that regular satsangs have resumed in the Kendram on Sundays, in addition to the provision to join satsang on-line. For details please contact Kendram Office).

© Copyrights of all the material used from Sri Ramanasramam publications in Sri Ramana Jyothi either in excerpted form, translated form or serialised form totally belong to Sri Ramanasramam, Tiruvannamalai.

**శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు: కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్**
**(వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీరమణకేంద్రం)**

# నచ్చిన పద్ధతిని ఆచరించు

డా॥ కే.యస్. గారి 90వ ప్రవచనం

అనువాదం: డా. వి. రామదాస్ మూర్తి

ఎవరైనా తమ అనుభవంలో లేదా తమ కుటుంబంలో అద్భుతాలు జరిగాయని చెబితే, మన నమ్మకం బలపడుతుంది. మానవులైన మనం తీవ్రమైన ఇబ్బందులున్న సమయాల్లో, మనకు అనుకూలమైన ఫలితాలు ఏర్పడాలని ఆశిస్తాం. అలాగ కొన్ని సార్లు పూర్తిగా అనుకోకుండ జరిగితే, వాటిని అద్భుతాలుగా పరిగణిస్తాం. ఇంకా మరిన్ని అలాంటివి జరగాలని కోరుకుంటాం. ఏదో ఒక సందర్భంలో మనలో అందరికీ నిస్పృహ చెందే సందర్భం ఏర్పడితే, భగవంతుడిని అద్భుతం కలుగజేయమని ప్రార్థిస్తాం. అది నిజంగానే జరిగితే, దాన్ని దేవుని దయగా భావిస్తాం. కాని మనం గుర్తుపెట్టు కోవలసిన ఒక విషయమేమంటే, మనకు జరిగే ప్రతి ఒకటీ, ఒక అద్భుతమే.మనం బ్రతికి వున్నామన్నదే ఒక అద్భుతం. మనం ప్రమాదాల గురించి ఎంతో ఘోరమైన వార్తలను వింటుంటాం. అలాంటివి మనకు జరగలేదంటే అది భగవత్కృపగా నమ్ముతాం. మహర్షి ఏదీ భగవంతుని కృప వల్ల తప్ప జరగదంటారు. మనకు ఆ నమ్మకం ఏర్పడితే, ఆలోచనాపరంగా, భావోద్రేకపరంగా అలా నమ్మితే, అది నిజమేనని తెలిసి వస్తుంది. అంతేగాని, మంచిది జరిగినప్పుడు దేవుడి దయ అని, చెడు సంభవిస్తే భగవంతుడు చిన్నచూపు చూశాడని భావించడం తప్పు.

## దైవకృపలో తేడా వుండదు

దేవుని దయలో నమ్మకం వుండి, దయ చూడడం అంటే మంచిది కలగడమనే అభిప్రాయం వస్తే, ఎప్పుడో ఒకప్పుడు దైవ కృప లోపించిందన్నట్లు అనిపిస్తుంది. నాకు జబ్బు చేసినప్పుడు, బాగుచేయమని భగవంతుని ప్రార్థిస్తే కూడ ఒక రోజు ఈ లోకాన్ని వదలిపోవలసి వస్తుంది. అప్పుడు ఏమి అనుకునేందుకు మనం వుండం, కాని దగ్గరివారైన ఇతరులు, దేవుడు దయలేనివాడని అంటారు. మరో విధంగా చెప్పాలంటే మనకు అయిష్టమైనది జరిగితే, దేవుడు దయలేనివాడన్న అభిప్రాయం ఏర్పడుతుంది. అటువంటి సందర్భాలలో భగవాన్ చెప్పినది గుర్తుంచుకోవాలి. నిజానికి చెడు పరిణామాలు కూడ భగవంతుని దయతోనే కలిగిందని భావం ఏర్పడడం కష్టమే. ఎందుకంటే మనం మన పరిమితమైన మనసుతో ఆలోచిస్తాం. ఈ మంచి, చెడు పరిణామాలన్నది దాని ఫలితమే. భగవత్కృప సంపూర్తిగా వున్నప్పుడు అలా జరగదు, అన్నిటికీ, ఆయన కృపయే కారణమని బోధపడుతుంది. అలాంటప్పుడు ఏ రకమైన దుఃఖం అన్నది వుండదు, మంచి జరిగినా, పెద్దగా సంతోషమంటూ ఉండదు. ఆ స్థాయిని చేరుకుంటే, శాంతి ఒక్కటే మిగులుతుంది.

అందరం శాంతినే వాంఛిస్తాం. కాని కొన్ని సమయాలలో మనం చేయకూడదనుకున్న పనులను చేస్తుంటాం. కొన్ని సందర్భాలలో మనం కూడా ఏ బాదర్బందీ లేకుండ, మహర్షి వలె, ఒకే స్థలంలో

ప్రశాంతంగా వుండిపోవాలని కోరుకుంటాం. అలా వుండడానికి మనకు అవకాశం ఎందుకు రాదని ఆశ్చర్యపోతాం. అది మన చేతుల్లో లేదని గ్రహించాలి. దైవికశక్తి ఎలా పనిచేస్తుందో తెలుసుకునే మార్గం లేదు. ఏ పనీ చేయకుండ వుండడం సాధ్యం కాదు. నీవు ఫలాని పని చేయాలని సంకల్పిస్తే, అది చేయాల్సిందే. ఏదీ చేయకూడదని ఆయన భావిస్తే, ఎంత ప్రయత్నించినా, పని దొరకదు. భగవంతుని మీద భారం వేస్తే, మీ మనసు పనిలో లగ్నమై వున్నప్పటికీ, పనిభారం మనసుపై పడదు. అంటే ఆయన మిమ్మల్ని ఒక పనిముట్టుగా వాడుకుంటాడు.

తెల్లవారు ఝామున మూడు గంటల నుండి రాత్రి తొమ్మిది గంటల వరకు, ఒక రోజు, ఒక సంవత్సరం కాదు ఏళ్ళ కొద్ది పనిచేస్తూ వుండిన ఒక వ్యక్తి ఇటీవలి వరకు మన మధ్యలోనే జీవిస్తూ వచ్చాడు. వారాంతపు విశ్రాంతులు, ఏ రకమైన సెలవులూ లేకుండ మన దేశం కోసం శ్రమించాడు. అది మన దేశం యొక్క స్వాతంత్ర్యం కోసం. ఈ శతాబ్దిలో నిరంతరం పనిలో మునిగిన వ్యక్తి బహుశః అక్టోబర్ 2వ తేదీన పుట్టిన ఆయనే కావచ్చు. తీరుబడి అంటూ లేని పనిలో ఎప్పుడూ చురుకుగా, ఈ దేశ స్వాతంత్ర్యం కోసం శ్రమపడినది ఆయన. మొత్తం దేశమంతట స్వాతంత్ర్య సాధన సంబరాలు జరుపుకుంటున్నప్పుడు కూడ గాంధీజీ, దేశం విడిపోయి నందువల్ల ఏర్పడిన కష్టాలతో బాధపడుతున్నవారి కన్నీళ్ళు తుడవడంలో నిమగ్నుడై వున్నాడు. ఆయన అన్ని విధాల ఎంతో

అసాధారణమైన వ్యక్తి.

## నిరంతర స్పర్థ

భగవాన్ అతి చిరుప్రాయంలో ఆత్మ సాక్షాత్కారాన్ని పొందారు. గాంధీజీ తన జీవితాంతం వరకు తనలోనే తాను ఎన్నో విధాల బాధపడ్డారు. బ్రిటిష్ వారితో తనలో తానుగా కూడ నిరంతర స్పర్థ. తాను అతి సాధారణుడని ఎప్పుడూ భావించేవాడు. సాధారుణలమైన మనమైతే, మన తప్పిదాలను దాచడానికి ప్రయత్నిస్తాం. తాను కొన్ని విషయాలలో చాలా గొప్ప తప్పిదాలను చేశానని గాంధీజీ అనేవాడు. ఎంతో శ్రమపడి స్వాతంత్ర్యం సాధించిన ఆయన కూడ, తన నుండి ఉత్తేజితులైన వారే తనను కించపరచడం చూడాల్సి వచ్చింది. అక్టోబర్ ప్రాంతంలో జరిగిన ఒక ఇంటర్వ్యూలో, దేశానికి ఇలాంటి స్వాతంత్ర్యం కావాలని నేను ఊహించలేదన్నాడు. ఇంకా జీవించి వుంటే ఇలాంటి మరిన్ని ఘోరాలు చూడాల్సి వస్తుందన్న భయాన్ని వ్యక్తపరిచారు. తలచుకుంటే తాను ఈ దేశపు అధ్యక్షుడు, ప్రధాన మంత్రి కావలసిన వ్యక్తి ఆ మాటలు అనాల్సి వచ్చింది. నిరంతరం పని చేసే మహాత్ముడు తనకు మరింత పని చేయాల్సి వుందన్నాడు! ఆ మహాత్ముడు, ఎలా మరణించాడో మనకు తెలుసు. రాజకీయాలు, విద్య, సంఘసేవ, మతం, ఇలాంటి పలు రంగాలలో తన సత్తా చూపిన గాంధీజీ ఒక దుర్మార్గుడి తుపాకీ గుండుకు బలి అయ్యాడు. నిరంతరం రామనామ స్మరణ గుండెల్లో నింపుకున్న గాంధీజీ ''హే, రామ్'' అంటూ నేలకొరిగాడు.

వశిష్ఠ ముని శ్రీరామునికి 'లోకే విహార రాఘవ' అని

సూచించారు. "రామా! ఇతరులకు వాళ్ళ నుండి నీవు వేరు అన్న భావన కలిగించాడు. వాళ్ళ వలె నీవు ప్రవర్తించు. గొప్పవాడినన్న అభిప్రాయం కలిగించకు. నీ పాత్ర నీవు బాహ్యంగా నిర్వర్తించు. కాని అంతరంగంలో నీవు ప్రపంచాన్ని పట్టించుకోకు" అన్నాడు. గాంధీజీ కూడ బయటికి చాలా చురుకుగా వుండేవాడు. కానిలోపల తాము అలా కాదని తెలుసుకున్నాడు. తాము ఎన్నో పరిశోధనలు జరిపినప్పటికీ, హృదయాంతరాళంలో భావోద్రేక అనుభవాలని నమ్మేవాడు. "నాకంటే కూడ దేవుడు నాకు దగ్గరి వాడు. ప్రతీదీ ఆయన ఇచ్ఛ ప్రకారమే జరుగుతుంది" అనేవాడు. అంత కష్టపడినప్పటికీ గాంధీజీ తన కలలను నిజం చేయించు లేకపోయాడు? ఈ ప్రశ్నకు జవాబు లేదు. గాంధీజీకి సంబంధించి నంతవరకు తన విధిని తాను నిర్వర్తించాడు. కాని సమయం వచ్చినప్పుడు ఆయనను ప్రక్కకు బెట్టారు.

## రమణాశ్రమం -గాంధీజీ సలహా

ఎవరైనా నిరాశా, నిస్పృహలతో వుంటే, వాళ్ళకు గాంధీజీ రమణాశ్రమానికి వెళ్ళమని సలహా ఇచ్చేవాడు. దాంతో ఆధ్యాత్మిక శక్తి మెరుగవుతుంది. సరోజినీనాయుడు, రాజేంద్ర ప్రసాద్, జమ్నాలాల్ బజాజ్, ఇంకా ఎంతో మందిని అలాగ ప్రోత్సహించాడు. వాళ్ళు వెళ్ళారు కూడ. ఆశ్రమంలో మూడు రోజులున్న రాజేంద్ర ప్రసాద్ ఏమీ పలుకకక మౌనంగా వుండిపోయాడు. మహర్షిని ఏమీ ప్రశ్నించలేదు, సమక్షంలో కూర్చున్నాడు అంతే. మహాత్మునికి సందేశం ఏమైనా ఇస్తారా అని ప్రశ్నించినప్పుడు భగవాన్ "హృదయం

హృదయంతో మాట్లాడుతున్నప్పుడు, సందేశం అవసరమేముంటుది" అని జవాబిచ్చారు రాజేంద్రప్రసాద్ ఇంకేమీ అడగలేదు.

గాంధీజీ అసలు ఎప్పుడైన మహర్షిని కలిశారా, అని నన్ను ఎవరో అడిగారు. లేదు కలవ లేదు. కొన్ని విషయాలను మనం విశదీకరించలేము. గాంధీజీ తిరువణ్ణామలైకి వచ్చాడు. ఆశ్రమాన్ని దాటి దగ్గర్లోనే ఏర్పాటు చేసిన ఒక సభలో ప్రసంగించాడు. ఆ సభను రాజాజీ ఏర్పాటు చేశారు. ఇది ఇతరులు చెప్పగా విన్నవి మాత్రమే. అలాంటివాటి ఆధారంగా ఎవరి గురించి గాని ఒక తీర్పు ఇవ్వడం సమంజసం కాదు. గాంధీజీ మహర్షిని కలవడంపై రాజాజీ ఉత్సాహం చూపలేదట. వారి కలయిక జరిగితే, గాంధీజీ అప్పుడు చురుకుగా పనిచేస్తున్న కార్యక్రమాలపై శ్రద్ధ పోతుందన్న భావన కారణం కావచ్చు. నాకు తెలియదు.

పాల్ బ్రంటన్ తిరువణ్ణామలై వచ్చినప్పుడు ఒక మఠం ఆచార్యుడు మహర్షిని దర్శించమని సలహా ఇచ్చాడు. కాని రెండు నెలలు అక్కడే వున్నప్పటీకి తాను భగవాన్‌ను చూడలేదు. పలు కారణాలు చెప్పినప్పటికీ, అసలు ఏమిటో కారణం తెలీదు. పీఠానికి సంబంధించి ఎన్నో నిబంధనలు వుంటాయి. అక్కడి పండితులు చీకటితో లేచి తైత్తిరీయ ఉపనిషత్తును పఠిస్తుంటారు. పిమ్మట ఆచార్యుడిని సందర్శిస్తారు. వచ్చిన వారిలో రమణాశ్రం వెళ్ళి వచ్చిన వారిని మొదట స్నానం చేసి ఆ తరువాతనే తమ వద్దకు రమ్మనేవారట. రమణాశ్రమం స్మశానం మధ్యలో ఉండడమే కారణం. కొందరు ఈ విషయాన్ని మహర్షికి తెలిసినప్పుడు ఆయన

ఆచార్యులకు కొన్ని నియమాలు వుంటాయని అందుకే స్నానానంతరం దర్శించుకోవాలని అన్నారు. ఋషులు, మునులు ఎలా నియమం పెడతారో ఎవరికీ తెలియదన్నారు.

## అందరూ బ్రహ్మమే

ఒకసారి ఆ స్వామీజీని చూడడానికి వచ్చిన కుంజుస్వామి కొందరు స్వామీజీకి సాష్టాంగ నమస్కారం చేయడం గమనించారు. కుంజుస్వామి తిరిగి వచ్చినప్పుడు మహర్షితో ఒక 'రాజా' వచ్చి స్వామీజీకి నమస్కరించారని చెప్పాడు. మహర్షి 'సరే, వాళ్ళు చేసింది, నీవు ఆయనకు నమస్కరించావా?'' అని అడిగారు. చేయలేదని కుంజుస్వామి చెప్పారు. కారణం అడిగినప్పుడు తాను భగవాన్‌కు తప్ప ఎవరికీ నమస్కరించనన్నారు. భగవాన్ నీవు స్వామీజీని దర్శించడానికి వెళ్ళావు. అందరూ నమస్కరించడం చూశావు. నీవు నమస్కరించలేదు. అది సరియైనదా? అమర్యాదాకరమైనది కదా? ఏమైనా ఇబ్బంది అనిపిస్తే, నమస్కరిస్తున్నప్పుడు నీ గురువును తలచుకుంటే సరి. ప్రతి ఒక్కరూ బ్రహ్మమే అని గ్రహించినప్పుడు ఇక కష్టమేముంది?'' భగవాన్ అన్నది సరియైనది. మనకూ అలాంటి అనుమానాలు వస్తుంటాయి. అవి భగవంతుని కృపతో పరిష్కరించ బడతాయి. ఈ ''హెచ్చు, తగ్గులు'' అన్నవి మనం కల్పించు కొన్నవే. భగవాన్‌ను దృష్టిలో పెట్టుకుంటే, ఉన్నది ఒకటే. చివరి వరకు గాంధీజీ ఒకే అభిప్రాయంతో వున్నారు. ఆయన ప్రవర్తన నీతివంతము, నిష్కళంకమైనది.

మన చుట్టూ జరుగుతున్న వాటిని గురించి ఎక్కువ చెప్ప దలచుకోలేదు. మన నమ్మకాన్ని వమ్ము చేసేవిగా ఉన్నాయి. ఒక్క పైసా ఖర్చు పెట్టే దానికి ముందు, అది ఈ దేశపు పేదవానికి ఏ ప్రభావం చూపుతుందని గమనించాలి, అనేవారు. గాంధీజీ మరణించినప్పుడు 'న్యూయార్క్ టైమ్స్' పత్రిక సంపాదకీయంలో ''ప్రపంచ దేశాల రాజకీయ నాయకులు ఈ శతాబ్దపు అతి గొప్ప వ్యక్తి నుండి తెలుసుకోవలసినది ఎంతో ఉంది'' అని వ్యాఖ్యానించింది. మరణానంతరం ఆయన మిగిల్చిన ఆస్తి ఆ రోజుల్లో ఐదు డాలర్లు (డాలరు రేటు 25 రూపాయలు) ఏమిటా ఆస్తి? - కళ్ళ జోడు, కొయ్య చెంచా, కొయ్య గిన్నె, చెప్పులు, ఒక జేబు వాచీ. తమ సంపాదయకీయంలో 'లండన్ టైమ్స్' పత్రిక, భారత దేశం తప్ప ఏ దేశమూ, హిందూ మతం తప్ప మరే మతమూ గాంధీ వంటి మహాత్మునికి జన్మ నివ్వ జాలదు అన్నది.

**మై మై దణచి క్రుపాంజనమున నీ సత్య వశ మొనరించితి వరుణాచలా**

**అరుణాచలా! అజ్ఞానము వల్ల కలిగిన నా అంధత్వమును నీ 'అనుగ్రహము' అనే లేపనముతో పోగొట్టి, నన్ను నీ వానిగా చేసుకున్నావు. నీ కృపను ఏమని నే వర్ణించను.. అరుణాచలా...**

**- అరుణాచల అక్షరమణ మాల**

*Sri Ramana Jyothi wishes its Readers*
*A Very Happy & Prosperous*
*New Year 2022*

# శ్రీ భగవాన్ రమణమహర్షి స్మృతులు
## (శ్రీదేవరాజ ముదలియార్)

(గత సంచిక తరువాయి) అనువాదం: జి. శ్రీహరిరావు

### మూడవ అధ్యాయము

1942 సంవత్సరం ఆగష్టు నెల చివరి ప్రాంతంలో నేను శాశ్వత ఆశ్రమవాసిగా వెళ్ళానని గుర్తు. కానీ మరి కొంతకాలము, కొన్ని వృత్తి పనుల గురించి గానీ, వ్యక్తిగతమైన పనుల నిమిత్తము గానీ, నేను చిత్తూరు వెళ్ళి రావలసివచ్చేది.

సెప్టెంబరు నెల మొదట్లో నాకొక కల వచ్చింది. ఒక పెద్ద సర్పం నావైపు వస్తున్నట్లుగానూ, ఇరవై సంవత్సరాల బ్రాహ్మణ యువకుడు, తేజోమయుడు, స్థిత ప్రజ్ఞుడులాగా కనిపించే వ్యక్తి వచ్చి, దానిని నరికి రెండుముక్కలు చేసి అవతల పారవేసినట్లుగా కల. ఇలాంటి కలే యింతకు ముందు వచ్చినపుడు, శ్రీ భగవాన్ నన్ను ఏదో ఆపద నుండి కాపాడుతున్నారని భావించాను. ఇప్పుడు ఏమి జరగబోతున్నదో తెలియలేదు. సెప్టెంబరు పదవ తారీఖున నేనేదో కేసు విషయంలో కోర్టుకు వెడుతున్నాను. చిత్తూరులో రెండు మూడు రోజులు వుండాలని వుద్దేశము. నా స్నేహితులిద్దరిని కలవమని కూడా చెప్పాను. వారితో రెండు రోజులు గడిపి, అందరమూ కలిసి ఆశ్రమానికి రావాలని అనుకున్నాము. దారిలో కాట్పాడి రైల్వేస్టేషనులో, ఒకతను కలిసి నాకు చెప్పిన విషయం ప్రకారం, నేనా ఇద్దరి స్నేహితులనూ కలవకూడదు. నేనతని

మాటలు కొట్టి పారేశాను కానీ, కొద్ది సేపట్లో ఇంకొక అతను కూడా వచ్చి అదే మాట చెప్పాడు. అప్పుడు నాకు శ్రీ భగవాన్ రాబోయే ఆపద గురించి నన్ను హెచ్చరిస్తున్నారనే భావం కలిగింది. వెంటనే తంతి ద్వారా, ఆ ఇద్దరు స్నేహితులకూ పంపించిన ఆహ్వానము ఉపసంహరించుకున్నాను. నా కేసు వాయిదా పడినా కానీ, రెండు రోజులు చిత్తూరులోనే ఉండి శ్రీ భగవాన్ వద్దకు తిరిగి వచ్చాను. కొద్ది రోజులు బయటకు వెళ్ళి అక్టోబరు 29న తిరిగి ఆశ్రమానికి వచ్చాను. ఆ ఇద్దరు స్నేహితులలో ఒకతని దగ్గర నుండి నాకు ఒక జాబు వచ్చింది. దానిని చూసిన తరువాత నాకు ఏదో గూడుపుఠాణీ జరుగుతున్నట్లు అర్థమయింది. మరుసటి రోజు ఆ జాబును శ్రీ భగవాన్‌కు చూపించి నాకెట్టి ఆపదా రాకుండా కాపాడాలని ప్రార్థించాను. నా స్నేహితునికి మర్యాదపూర్వకంగా జవాబు వ్రాసి పంపించాను కానీ వాళ్ళ మాయజాలంలో పడే అంత తెలివి తక్కువ వాడిని కానని స్పష్టం చేశాను. నా ఉత్తరంతో బాటు శ్రీ భగవాన్ ప్రసాదాన్ని జతచేసి పంపాను. నా ఆశా, నమ్మకం యేమిటంటే ఆ ప్రసాదం వల్ల వారి మనస్సులు పునీతమై వాళ్ళు సన్మార్గంలో పడతారని! నేను ఆశించినట్లే వారి నుండి నా కెట్టి ఆపదా కలగలేదు.

ఈ సందర్భంలో నేనొక విషయం తెలియపరచాలి. నా స్నేహితుడొకాయన, శ్రీ భగవాన్‌కు గొప్ప భక్తుడు. ఈ సంఘటన జరగడానికి ఒక సంవత్సరం ముందు నాకొక విషయం తెలియ

పరిచాడు. ఆశ్రమం వచ్చినప్పుడు నా జాతకం చూసి, 1943 ప్రాంతంలో నాకొక ఇబ్బంది రానున్నదనీ, దాదాపు మూడు సంవత్సరాలు నన్ను తికమక పెడుతుందనీ, కానీ చివరకు నేను విజయవంతంగా బయటపడతాననీ చెప్పారు. నాకు హాని చేయదలచిన స్నేహితుల కులం కూడా నాకు తెలియపరిచాడు. ఆ సమయంలో నేనీ విషయాన్ని చాలా తేలికగా తీసుకొని నా స్నేహితుణ్ణి గేలిచేశాను కానీ, ఈ సంఘటన జరిగాక, శ్రీ భగవాన్ తమ అపార కరుణతో నా జాతకం ప్రకారం కూడా రాబోయే ఆపదను తప్పించి నన్ను కాపాడారని నేను గట్టిగా నమ్మాను. నేను తరచూ శ్రీ భగవాన్ సమక్షంలో ఈ పాటలు పాడి ప్రార్థించే వాడిని. నేను వారి పాదాల వద్ద ఆశ్రయం పొందిన వాడిని కనుక నన్ను అన్ని ఆపదలనుండీ కాపాడటం భగవాన్ బాధ్యత. చివరకు నా ప్రారబ్ధ కర్మల వల్ల వచ్చిన కష్టాలు కూడా వారు నాకు సుముఖంగా మార్చాల్సిన ధర్మం వారిదే!

పాటల సారాంశమిది.

నా కెట్టి ఆపదల బాధ పొడసోకకుండా చూస్తానని నీ దయార్ద్ర హృదయంతో శపథం చేయరాదా? ఓ మహాతపస్వీ! నీ శుభ సూచకమగు దయ నాపై ప్రసరించినచో నా అజ్ఞానమంతా మటు మాయమైపోదా? నీ బానిసనైన నేను, మందబుద్ధినై అనేక తప్పులు చేశాను - అయినా పవిత్రమైన నీ పాదాల వద్ద శరణు కోసం ఆశ్రయించాను. తపః శక్తికి సింహరాజమా ఇప్పటినుంచీ నా

ప్రారబ్ధం వల్ల కీడు వాటిల్లునదయిననూ, దానిని నాకు అదృష్ట దాయకముగా మార్చుట నీ బాధ్యత.

నా ప్రార్థనను శ్రీ భగవాన్ ఇప్పుడు ఆలకించారు. కొద్ది నెలల తరువాత నేనెంత అయోగ్యుడనయిననూ, శ్రీ భగవాన్ నా పట్ల వున్న ప్రేమా, కరుణా మళ్ళీ నిరూపితమయినవి. ఆశ్రమ ప్రాంతం లోనే నివాసిగా వుంటున్న ఒకాయనతో కలిసి యేదో చేయాలని సంకల్పించాను నేను. అప్పుడు కానీ, ఇప్పటికి కానీ యెంత ఆలోచించినా మేము చేయదలచిన దానిలో నాకెట్టి తప్పు గోచరించ లేదు. కానీ, ఒక రోజు మధ్యాహ్నం, ఏదో బహు అల్పమయిన విషయంలో మా ఇద్దరికీ తగాదా వచ్చి చేయదలచుకున్నది మాని వేశాము. మరుసటి రోజు ఉదయము నేను శ్రీ భగవాన్ సోఫా దగ్గరగా కూర్చున్నాను. ప్రత్యేకమయిన కారణం ఏమీ లేకుండానే, శ్రీ భగవాన్ నా వైపు తిరిగి ఎంతో ప్రేమ వాత్సల్య పూరితమయిన గొంతుతో నెమ్మదిగా ఇలా సెలవిచ్చారు; దానంతట అది వస్తే అది అనుభవించటానికి నేను అభ్యంతరం పెట్టను కానీ, మనం దేని కోసమూ ప్రత్యేకమయిన ప్రయత్నాలు చేయకూడదు.

అప్పుడు నాకు స్పష్టంగా తెలిసింది: క్రిందటి రోజు అకారణంగా మా యిద్దరికీ బేదాభిప్రాయం వచ్చేలా చేసి, మా ప్రణాళికలు భగ్నం కావడానికి కారణం శ్రీ భగవాన్ కరుణే అని! శ్రీ భగవాన్ ఆ మాట నాతో అన్నప్పుడు, నేను వారిని ఇలా ప్రశ్నించాను: "భగవాన్ అప్రయత్నంగా నాకేదైనా లభించినప్పుడు, దానిని నేను అనుభవిస్తే దుష్ఫలితాలేమీ వుండవా?"

శ్రీ భగవాన్ నన్ను వెంటనే సరిదిద్దారు, "అలా కాదు. ప్రతి చేష్టకూ దాని ఫలితం వుండి తీరుతుంది. నీ ప్రారబ్ధం వల్ల నీకేదైనా లభించిన ఎడల నీవు చేయగలిగిన దేమీ వుండదు. ఆ వచ్చిన దానిని ప్రత్యేకమయిన ఆపేక్షతో గానీ, అదే ఇంకా కావాలని కానీ, అది మళ్ళీ రావాలని కానీ నీవు కోరుకోకపోతే నీకు పునర్జన్మ లుండవు. అయితే దానిపై కాంక్ష పెంచుకొని, అదే మళ్ళీ మళ్ళీ కావాలని కోరుకుంటే పునర్జన్మలు తప్పవు".

ఎంత పితృ వాత్సల్యంతో శ్రీ భగవాన్ ఈ సలహా ఇచ్చారో నేను వర్ణించలేను. దత్తాత్రేయులవారు కొండ చిలువ గురించి చెప్పిన విషయం గుర్తుకు వచ్చింది. ఆ పాము ఆహారాన్ని వెతుక్కుంటూ వెళ్ళదు. తన దగ్గరకు వచ్చిన ఆహారాన్నే అది కబళిస్తుంది. శ్రీ భగవాన్ ఇచ్చిన ఈ బంగారం లాంటి సలహా మనందరకూ సర్వవేళలా ఆచరణీయము.

నేనెంతో కృతజ్ఞతతో, ధన్యత చెంది యిలా పాడాను. "తల్లి కూడ నా పై ఇంత ప్రేమ చూపించలేదు. మీరు నాకు నా ప్రాణం కన్నా ప్రియులు. నా తప్పులేమి వున్నా, యెన్ని వున్నా మీరు నన్ను తిరస్కరించరు".

శ్రీ భగవాన్ నా నుంచి ఆశించిన స్థాయికి నేను ఎదగలేక పోయి వుండినప్పటికీ, వారు నా పట్ల చూపిన ప్రత్యేక కరుణ నా స్మృతి పథంలో శాశ్వతంగా నిలిచిపోయింది.

అరుణాచల పర్వతాన్ని మన కుడివైపుగా వుంచుకొని మనము

గిరి ప్రదక్షిణ చేసినట్లయితే, గొప్ప పుణ్యం వస్తుందని తిరువణ్ణామల వాసులకూ, దగ్గరలో వున్న గ్రామవాసులకూ గట్టి నమ్మకం. ఈ విషయం స్థల పురాణంలో చెప్పబడినదని నాకు శ్రీ భగవాన్‌తో పరిచయమైన తొలి రోజులలోనే తెలుసుకున్నాను. అంతేకాక శ్రీ భగవాన్ కూడా తరచూ ఈ ప్రదక్షిణ మహిమ గురించి ప్రస్తావించే వారు. శ్రీ భగవాన్‌కు సన్నిహితంగా వుండే అనేక మంది భక్తులతో బాటు, వేలాదిమంది సందర్శకులు ఈ ప్రదక్షిణ చేసేవారు. చాలామంది ఆధ్యాత్మికంగా ఎంతో పురోగతి సాధించిన భక్తులు శారీరక శ్రమతో కూడుకున్న ఇలాంటి ప్రదక్షిణల అవసరం లేకుండా తమ తపోశక్తితో సాధించగలవారు అని భావించేవారు కూడా - గిరిప్రదక్షిణ చేసేవారు.

కొంతమంది వారానికి ఒకసారి ప్రదక్షిణకు వెళ్ళేవారు. మరికొందరు ఇంకా తరచుగా వెళ్ళేవారు. ఇంకా కొందరు రోజుకు ఒకటికి మించికూడా ప్రదక్షిణలు చేసేవారు. నా బద్ధకం వల్ల కానీ, చెప్పులు లేకుండా ఎనిమిది మైళ్ళు నడవాల్సిన ఈ శరీరశ్రమ కంటే మానసిక ధ్యానం గొప్పదనే మిడిమిడి జ్ఞానం వల్లగానీ, నేను అందరిలాగా ప్రదక్షిణలు చేసేవాడిని కాను. ఆశ్రమ వాసినయినాక కూడా నేను ఈ ధోరణిలోనే వుండేవాడిని. కానీ నా కళ్ళతో చూడటం వల్లా, అనేకమంది చెబుతూంటే వినడం వల్లా, ఈ ప్రదక్షిణలో ఏదో విశేషం వుందనే నమ్మకం నాలో బలపడటం మొదలైంది. అందువల్ల శ్రీ భగవాన్‌ను ఈ శ్రమ పడటం అవసరమా అని తరచూ ప్రశ్నించేవాడిని. నేను వేసిన ప్రశ్నలన్నింటికీ శ్రీ భగవాన్ ఏం

సమాధానాలిచ్చారో నాకు గుర్తులేదు కానీ, వారిచ్చిన వివరణల సారాంశము ఇది:

"ప్రదక్షిణ చేస్తే అందరకూ మంచిదే. నమ్మకంతో చేసినా, నమ్మకం లేకుండా చేసినా ఫలితం వుంటుంది. నిప్పును ముట్టుకుంటే, నమ్మినా, నమ్మకపోయినా చేయి కాలుతుంది. అలాగే అరుణాచల పర్వతం ప్రదక్షిణ చేసిన వారందరికీ లాభం చేకూరుతుంది" శ్రీ భగవాన్ నాతో చెప్పినదిది. ఒకసారి వారు యిలా అన్నారు. "గిరిప్రదక్షిణ గురించీ, వచ్చే లాభం గురించీ ఇన్ని ప్రశ్నలెందుకు? నీ కితర లాభం వచ్చినా రాక పోయినా, శారీరక శ్రమ వల్ల వచ్చే లాభం వచ్చి తీరుతుంది కదా!"

నా మంద బుద్ధికి ఈ సమాధానమైనా తృప్తినిస్తుందనుకున్నారు శ్రీ భగవాన్. ఒక సందర్భంలో, "ప్రదక్షిణ చేసి చూడు. ఆ ఆకర్షణ నీకే తెలుస్తుంది" అన్నారు.

ఎవరైనా గిరి ప్రదక్షిణకు వెడుతున్నామని, శ్రీ భగవాన్‌కు చెప్పటానికి వస్తే - వచ్చిన వారు ఎంత ముదుసలులైనా, దేహదారుఢ్యం లేని వారైనా - శ్రీ భగవాన్ వారిని వారించే వారు కాదు. మహా అయితే, "నెమ్మదిగా వెళ్ళండి" అనేవారు. వారి కరుణ అందరినీ కాపాడేది. ఎటువంటి యిబ్బందీ లేకుండా, అందరూ ప్రదక్షిణ ముగించేవారు. అంతేకాదు, వెళ్ళిన వాళ్లు ఎంతో సంతోషంతోనూ తృప్తితోనూ నిండిపోయేవారు. అందువల్ల నేను కూడా పదిహేను రోజుల కొకసారి గానీ, యింకా తక్కువగాగాని, ప్రదక్షిణకు వెళ్ళడం సాగించాను.

నేను ప్రదక్షిణలు చేయడం మొదలు పెట్టిన రోజులలో, నన్ను ఉత్సాహపరచడానికా అన్నట్లు అనేక సంఘటనలు జరిగేవి. శ్రీ భగవాన్ చెప్పినట్లే అరుణాచల పర్వతము నన్ను ఆకర్షించసాగింది. మొదటి ప్రయత్నాలలో నేను నిరుత్సాహపడటం గానీ, నీరస పడటం గానీ జరుగలేదు. ప్రతిసారీ నా పట్టుదల పెరిగి, శ్రీ భగవాన్ సలహా పాటించాలనే సంకల్పం బలపడుతూ వచ్చింది. నేనెప్పుడూ కూడా ఆచార వ్యవహారాలు పాటించే నిష్ఠాపరుడను కాను. గిరి ప్రదక్షిణకు ఇది మంచి రోజు, ఇది కాదు అనే పట్టింపులు నాకుండేవి కావు. అయినప్పటికీ, యెవరో ఒకళ్ళు వచ్చి నాతో అంటుండేవారు, "ఈ రోజు ప్రదక్షిణకు చాలా మంచి రోజు, మీరు రావడం లేదా? నేను వెడుతున్నాను". ఇదే కాకుండా, నా ఆశ్రమ జీవితంలో అనేక చిన్న చిన్న విషయాలు, ప్రదక్షిణ చేసేవారితో బాటు నేను కూడా కలవడానికి అనుకూలించేవి. ప్రదక్షిణ చేయడానికి నాకు చక్కటి తోడు దొరికేది. ప్రదక్షిణ చేసే ముందు, శ్రీ భగవాన్ అనుమతి కోసం వెళ్ళినప్పుడు, ప్రతిసారీ, "మీతో బాటు ఎవరు వస్తున్నారు?" అని ప్రశ్నించేవారు.

కాలక్రమాన ఈ తోడు అవసరం లేకుండా పోయింది. తొలుత ఆ అవసరము తప్పక వుండింది. అప్పుడు ఆ అవసరం తీర్చ బడింది. ఒకసారి శ్రీ భగవాన్ 'ఇంకా ఎవరు వస్తున్నారని' ప్రశ్నించి నప్పుడు, "ఈసారి నేను శ్రీ భగవాన్‌ను మాత్రమే తీసుకువెడు తున్నాను" అని సమాధాన మిచ్చాను. ఇద్దరమూ చిరునవ్వు నవ్వుకున్నాము. శ్రీ భగవాన్‌తో సన్నిహితత్వము ఎంతగా

అనుభవించానో, ఆనందించానో వివరించడానికి ఇది ఒక ఉదాహరణ. ఈ ఆనందము నేను అనుభవించడానికి వారి అత్యున్నత స్థితికీ, నా అల్పస్థితికీ వున్న అగాధము ఏ విధంగానూ అడ్డురాలేదు. ఇప్పుడు గిరి ప్రదక్షిణకు శ్రీ భగవాన్ ఇతర భక్తులు ఎంత ప్రాధాన్యత ఇస్తారో నేనూ అంతే ప్రాధాన్యత ఇస్తున్నాను. అయితే నా వయస్సును దృష్టిలో పెట్టుకుని ప్రదక్షిణల సంఖ్యను నియంత్రించుకుంటున్నాను. నా ఆరోగ్యస్థితి, దేహధారుఢ్యమూ అనుమతించిన ప్రకారము ప్రదక్షిణలు చేసేవాడిని. ఈ ప్రదక్షిణల వల్ల నాకు చాలా మేలైనదనేది నా స్వానుభవం. అయితే యీ మేలు మొత్తమూ శ్రీ భగవాన్ నుండే వస్తున్నదని నాకు తెలుసు. మనకు కలిగే మేలు శ్రీ అరుణాచలేశ్వరుడు ప్రసాదించిననూ,నా విషయంలో మాత్రము ఆ మేలు శ్రీ భగవాన్ అనుగ్రహము వల్లనే లభిస్తున్నదని నా నమ్మకము. ఏదైనా లాభము అపేక్షించి నేనే దైనా పని చేసిననూ, మానసికంగా శ్రీ భగవాన్ "ఈ ప్రయత్నము వల్ల నేనాశించిన లాభము తమరే అనుగ్రహించాలి" అని ప్రార్థించు కుంటాను. ఆ విధంగా నా ప్రదక్షిణల విషయంలో కూడా శ్రీ భగవాన్ అనుగ్రహం కోసం ప్రార్థించేవాడిని. వారు తప్పక అనుగ్రహిస్తారని నా నమ్మకం. (సశేషం)

(ఈ రచన శ్రీ రమణాశ్రమము ద్వారా ప్రచురింపబడిన 'మై రికలక్షన్స్ ఆఫ్ భగవాన్ శ్రీ రమణ మహర్షి' అనబడే గ్రంథము నుండి అనువదింపబడినది.)

## శ్రీరమణ మహర్షి యొక్క భక్తాగ్రేసరులు

# డా॥ ఓరుగంటి రామచంద్రయ్య గారు

మల్లాది ఫణిమాల

డా॥ ఓరుగంటి రామచంద్రయ్య గారు శ్రీరమణ మహర్షుల వారి భక్తులలో చెప్పుకోదగినవారు. వీరు ఆంధ్రప్రదేశ్ లోని కావలి అనే గ్రామానికి చెందినవారు. వారి తండ్రిగారి పేరు శ్రీ ఓరుగంటి వెంకటసుబ్బయ్య గారు. శ్రీ వెంకట సుబ్బయ్య దంపతులు మంచి దేశభక్తి గలవారు. భారతదేశపు స్వాతంత్ర్య పోరాటంలో ఎన్నోసార్లు జైలుకు కూడా వెళ్లారు. చిన్నతనంలో ఓరుగంటి రామచంద్రయ్య గారు కూడా బ్రిటిష్ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ వీధులలో నినాదాలు చేసి అమితమైన దేశభక్తిని ప్రదర్శించేవారు.

డా॥ ఓరుగంటి రామచంద్రయ్యగారు ఆంధ్ర విశ్వ విద్యాలయము నందు చరిత్ర మరియు పురాతత్వ శాఖ విభాగమునకు అధిపతిగా పని చేశారు. శ్రీ రామచంద్రయ్య గారి జీవితం వివాహం జరిగాక అనుకోని మలుపు తిరిగింది. 'టాక్స్ విత్ శ్రీరమణ మహర్షి' అనే గ్రంథాన్ని రచించినటువంటి శ్రీ మునగాల వెంకటరామయ్య గారి కుమార్తె అయిన కామాక్షి గారితో వీరికి వివాహం జరిగింది. తమిళనాడులో పెరిగిన కామాక్షికి తెలుగు నేర్చుకునే అవకాశం ఎన్నడూ రాలేదు. కానీ శ్రీ రమణులు స్వయంగా కామాక్షిని ప్రోత్సహించి, తెలుగు నేర్చుకోమని ఆదేశించారు. ఆమె తెలుగు నేర్చుకున్న కొన్ని రోజులకి, తెలుగు

వారైన డా॥ ఓరుగంటి రామచంద్రయ్య గారితో ఆమె వివాహం నిశ్చయమైనది. శ్రీరమణులు దగ్గరుండి వారి వివాహాన్ని జరిపించారు.

వారు ఆంధ్ర దేశమందు కొన్నాళ్ళు ఉన్నాక రామచంద్రయ్య గారు వారి పదవి విరమణ తరువాత 1972వ సంవత్సరంలో తిరువణ్ణామలై చేరుకున్నారు. 1972వ సంవత్సరం మొదలుకుని జీవితాంతం వారు శ్రీ రమణులకు, శ్రీరమణ మహర్షుల వారి భక్తులకు అతి చేరువగా జీవితాన్ని గడిపిన ధన్యజీవులు. 1940లలో కామాక్షికి "ఓం నమో భగవతే శ్రీ రమణాయ" అనే మంత్రాన్ని శ్రీరమణులు ఉపదేశించిన విషయం మనందరికీ తెలుసు.

శ్రీ రమణుల రచనలను శ్రీ ఓరుగంటి రామచంద్రయ్య గారు తెలుగులోనికి అనువదించారు. ప్రతి అనువాదములో కామాక్షి భర్తకు సహాయపడేవారు. శ్రీరమణులు, ఆమెను తెలుగు నేర్చుకోమని ప్రోత్సహించింది బహుశ ఇందుకేనేమో. శ్రీ రమణుల అనుగ్రహపు నీడలో, గురు సేవకు అంకితమైన ఆమె జీవితం చక్కగా కొనసాగింది. అనుకోకుండా కొన్నాళ్లకు కామాక్షికి కాన్సర్ రావడంతో ఆమె మరణించారు. ఆమె మరణించిన పిమ్మట రామచంద్రయ్యగారు తిరువణ్ణామలైలోనే తన జీవితాన్ని గడపాలని నిశ్చయించుకున్నారు.

శ్రీ రమణులపై వారికి గల భక్తి ప్రపత్తులను వారి రచనలలో ఇమిడీకృతం చేసి ఎన్నో గొప్ప భక్తి పద్యాలను రచించడమే కాకుండా

వాటిని స్వరపరిచి, పాడి, నలుగురికి వినిపించిన ధన్యజీవి శ్రీ ఓరుగంటి రామచంద్రయ్య గారు. సుమారు ఒక 1000కి పైగా శ్రీరమణులపై పాటలను రచించి, స్వరపరిచి శ్రీరమణ భక్త లోకానికి అందించారు శ్రీ రామచంద్రయ్యగారు.

సంగీతముపై మరియు సాహిత్యముపై వారికి ఉన్న అభిరుచిని గురుసేవకు ఉపయోగపడేలా చేసికొని, అశేష రమణ భక్త లోకానికి, తమ రచనలతో, పాటలతో ఎంతో సేవ చేశారు, శ్రీ ఓరుగంటి రామచంద్రయ్యగారు.

ఓరుగంటి రామచంద్రయ్య గారి సోదరులు ఇద్దరూ శ్రీ రమణుల భక్తులు కావడం చేత వారు కూడా శ్రీరమణుల జీవితాన్ని మరియు వారి బోధలను పొందుపరచి గొప్ప ఆధ్యాత్మిక గ్రంథాలు రచించారు. రామచంద్రయ్య గారి సోదరుడైన వెంకటేశ్వర శర్మ గారు హిందీ భాషయందు శ్రీరమణ మహర్షుల వారి జీవిత చరిత్రను రచించారు. ఆ గ్రంథం పేరు 'శ్రీరమణ చరితామృతము' మరో సోదరుడు అయిన శ్రీ కృష్ణ భిక్షు గారు తెలుగులో 'శ్రీరమణ లీల' అనే గ్రంథము రచించారు.

'టాక్స్' అనే పుస్తకాన్ని శ్రీ ఓరుగంటి రామచంద్రయ్య గారు తెలుగులోనికి అనువదించడమే కాకుండా శ్రీ రమణ స్తుతి పంచకం, మహాయోగము, వంటి గ్రంథాలను కూడా శ్రీ రామచంద్రయ్య గారు తెలుగులోనికి అనువదించారు. శ్రీ రామచంద్రయ్య గారి గృహము శ్రీ రమణాశ్రమము వలె ఎంతో

ప్రశాంతంగా ఉండేది. వారి ఇంటికి వచ్చిన వాళ్లందరికీ, శ్రీ రమణులతో వారి అనుభవాలను గురించి చెబుతూ ఉండేవారు. శ్రీరామచంద్రయ్య గారు రమణుల మీద అనేక పద్యాలను, కవితలను వ్రాయడమే కాకుండా ఆ కవితల యొక్క భావాన్ని ఎంతో చక్కగా అందరికీ విశద పరిచేవారు.

కొంతకాలానికి వారి ఆరోగ్యం క్షీణించింది. శ్రీ ద్వారకానాథ్ రెడ్డి గారి కుమార్తె అయినటువంటి సంధ్యగారు, శ్రీ ఓరుగంటి రామచంద్రయ్య గారిని కూతురు లాగా కనిపెట్టుకుని ఉండేవారు. రామచంద్రయ్యగారి అంత్యకాలంలో సంధ్య గారు వారి ఆరోగ్యం పట్ల అమితమైన శ్రద్ధను కనపరచారు. వారిని గిరిప్రదక్షిణ మార్గమందు ఉన్న రంగమ్మాళ్ ఆసుపత్రిలో చికిత్స కోసం వారిని జేర్చినపుడు సంధ్యగారు అరుణాచల అక్షరమణమాల పారాయణం చేసి ఆసుపత్రి కిటికీలోంచి కనబడుతున్న అరుణాచలాన్ని ఉద్దేశించి, వారితో, ‘‘అయ్యా! అరుణాచలేశ్వరుడు మీ వెనుకనే ఉన్నారు’’ అని అన్నారు. సంధ్య మాటలు విన్న రామచంద్రయ్యగారు వెంటనే, ‘‘అమ్మా సంధ్య! అరుణాచలేశ్వరుడు ఎల్లప్పుడును నన్ను వెంటనంటియే ఉండి, సదా నాకు తోడుగా, నీడగా నిలచి ఉన్నాడమ్మా!’’ అని అన్నారు. ఈ చివరి పలుకులు పలికి, శ్రీ ఓరుగంటి రామచంద్రయ్యగారు శ్రీ అరుణాచలేశ్వరునిలో ఐక్యమయ్యారు.

÷÷÷÷

# ఆత్మానుభవం అంటే బౌద్ధికావగాహనయేనా?

- దోనెపూడి వెంకయ్య

కొందరు ఇలా చెబుతుంటారు: “తెలిసి పోయింది కదా! ఇంకేం చెయ్యాలి? విన్నాము. అధ్యయనం చేశాము. బాగా అర్థం చేసుకున్నాము. మననం చేశాము. మనం ఆత్మ స్వరూపులం. అహంకారం రూపులం కాదు. మనం ముక్తులమే. భగవాన్ చెప్పే ఉన్నారు. మనకు బంధమనేదే లేదు. ఇంకా సాధన యేమిటి? ఎందుకు? దేనిని సాధించాలి? సిద్ధమై ముక్తి ఉన్నది - నిత్య సిద్ధ ముక్తి. బంధమే లేదు. బంధము లేదు కనుక ముక్తీ లేదు. పాము ఎప్పుడూ లేదు. అది అత్యంతా భావము. ప్రాగ భావము, ప్రధ్వం స్వాభావము మాత్రమే కాదు. త్రాడే ఉన్న వస్తువు. పాముగా తోచిన మాట వాస్తవమే. కాని త్రాడును చూస్తున్నాము. ఇక పాము ఎక్కడ ఉంది? మన అనుభవాన్ని మనకు గుర్తు చేశారు భగవాన్. మనకు ముక్తి లభించే ఉన్నదని చెప్పారు. దేహాత్మ భావన, మనకు నిజంగా లేదు. “నా దేహము అని అంటున్నామా, లేదా? దేహము మనకు దృశ్యముగా ఉన్నదా, లేదా? దృశ్యముగా ఉన్న దేహము ద్రష్ట అయిన “నేను” అవుతుందా? ఇంకా మనసు ఏం చెయ్యాలి? విషయం తెలిసింది. మన సంగతి మనకు పూర్తిగా అవగతమై పోయింది. మనము నిత్యముక్తులము. మన స్వానుభవం ఇది. ఇంకేం కావాలి? శరీర మనోబుద్ధులతో మనకు తాదాత్మ్యము నిజంగానే లేదు. వాటి మానాన అవి పని చేస్తున్నాయి. మనం

చేయటం లేదు. ఈ సంగతి మనకు ఇప్పుడు తెలిసింది. మన అనుభవం మనకు తెలిసింది. రమణ భగవంతుని బోధ ఇదే. ఇంకేం చెయ్యాలి?''

ఇలా వాదిస్తే సమాధానం ఏం చెప్పాలి? ఎందుకంటే, ఇందులో ఒక భ్రాంతి ఉంది. మనకు స్వస్వరూప సందర్శనం అయిందని చెప్పినప్పుడు, దర్శనం అంటే అది మానసిక దర్శనమే, మనస్సులోని భావనయే. అది వృత్తి రూపము. మనస్సే మిథ్య. మిథ్య అయిన మనస్సులోని భావన మిథ్యా భావనయే అవుతుందని చెప్పక తప్పదు. మనస్సు మిథ్య అయి, మనస్సులోని భావన సత్యం అవుతుందా? మిథ్యా భావన అనుభవం అవుతుందా? పాము మిథ్యా స్వరూపం. ఆ పాము, ''నేను పామును కాదు, నేను త్రాడును'' అని అనుకున్నంత మాత్రాన, త్రాడు అయి కూర్చుంటుందా? తన అస్తిత్వాన్ని కాపాడుకుంటూనే, అనగా పాము పాముగా ఉంటూనే, ''నేను పామును కాదు, త్రాడును,'' అంటే సరిపోతుందా? తన మిథ్యా స్వరూపాన్ని విడువకుండా అనగా పాము నశించకుండా, పాము త్రాడు అవుతుందా? పాము ''నేను పామును కాదు, త్రాడునే'' అని అనుకోవచ్చును. కాని, ''నేను త్రాడును అనే అనుభవం కలగాలంటే అది మార్గమా?'' నేను త్రాడును అని మనకు తెలుసు'', అని పాము చెప్పిందే అనుకుందాము. అది అసలు అనుభవమేనా?

''నేను జీవుణ్ణి కాదయ్యా, దేవుణ్ణి'' అంటూ విధేయ గుణములతోనో (Positive Qualities) లేదా నిషేధ్య

గుణములతోనో (Negative Qualities) వర్ణించి చెప్పు కున్నంత మాత్రాన జీవుడు ఆత్మ అయిపోతాడా? బ్రహ్మము అయిపోతాడా? ఈ మాటలన్నీ వాచో విజృంభణ మాత్రములుగా మిగిలి పోతాయి.

వాచోకదాంతముగా, శిష్క వేదాంతముగా, వెంట్ట వేదాంతముగా, విశ్రాంత్యాసన విచారణీయ వేదాంతముగా (Arm Chair Philosophy) పేర్కొనబడదగినవిగా ఉంటాయి. జీవత్వము నశిస్తేనే కదా జీవుడు ఆత్మగా మిగిలేది, బ్రహ్మముగా నిలిచేది? అంతఃకరణము అలాగే ఉన్నది. అంతఃకరణ ధర్మాలయిన శోక మోహములు, రాగద్వేషములు, సుఖ దుః ఖములు ఇత్యాది సర్వవాసనలూ ఉన్నవి ఉన్నట్లుగానే ఉన్నవి. ''నేను దేహమును కాదు, మనస్సును కాదు కనుక, నాకు ఈ శరీర వ్యాపారములతోను, మనో వికారములతోను ఎట్టి సంబంధమూ లేదు'', అని వీరోచితంగా ప్రకటించగానే అవి అంటకుండా పోతాయా? అహంకారం అహంకారం గానే ఉంటూ, శరీర మనోబుద్ధుల రూపంలో సలిపే వ్యాపారాలన్నీ యథా క్రమంగా ఆసక్తితో, అహంకార మమకారాలతో సాగిస్తూ, ''నేను ఆత్మను, నాకు ఇవేవీ అంటవు'', అనగానే అవి బాధించకుండా ఉంటాయా? ఇదంతా ఇతరులకు బోధించేందుకు పనికి వస్తుంది. ''పరోపదేశ సమయే పండితాః సకలాః జనాః'' ఇతరులు ఇతరులుగా కనిపిస్తుంటే, జీవభావం జీవభావంగానే నిలద్రొక్కుకొని ఉంటే, ''సర్వమూ ఏకమే'' అనే అద్వైతానుభూతి ఎలా ప్రాప్తమవుతుంది? సర్పము సర్పముగా ఉన్నంత వరకూ రజ్జు స్వరూపం ఎలా ప్రకట

మవుతుంది? ''నాకు జీవభావం లేదు'', అని ఏ వ్యక్తి అయితే చెబుతున్నాడో, ఆ వ్యక్తిలో జీవభావం దృఢంగా పెనవేసుకొని ఉండనే ఉన్నదని కనిపిస్తూనే ఉన్నది స్పష్టంగా, అద్దంలోలాగా. జీవభావం లేనేలేకపోతే ఆ జీవభావం లేదని చెప్పే వాడు ఎవరు? లేనివాడు ఏం చెబుతాడు? కాదంటే అప్పుడు చెప్పేవాడు, చెప్పటం, చెప్పబడే విషయం - ఇలా త్రిపుటి ఉండగా అది జీవత్వమే కదా, బ్రహ్మత్వమా?

ఒక విషయం మాత్రం సత్యం. మనకు దేహాత్మ భావన లేదు. అయితే అది మనకు నిత్య స్ఫురణలో ఉండటం లేదే! మనకు ప్రతిక్షణమూ మఱపు ఆవహిస్తోంది. 'మాయ' ఇదే. మన నిజస్థితిని మించిపోయి మనం వ్యవహరిస్తున్నాము. ఆవేశకావేశాలతో, రాగద్వేషాలతో ఆశాపాశబద్ధులమై జీవిస్తున్నాము. అనేక వాసనలు మనలను పట్టి పీడిస్తున్నాయి. శాస్త్ర వాసన, లోకవాసన, దేహవాసన, భోగవాసన, విషయవాసన, భేదవాసన - చివరకు అద్వైత వాసన ఇలా ఎన్నో ఉన్నవి. అన్నింటినీ కలిపి జీవభావన అని అనవచ్చును. ఇక ఆత్మభావన ఎక్కడ? మఱచిపోతున్నాము. అహంకారానికి బద్ధులమై పోతున్నాము. ఆత్మస్థితిలో ఉన్నామని భ్రమిస్తున్నాము.

ఆత్మ దర్శనము అంటే ఆత్మను మనస్సుతో చూడటం కాదు. ఇది పాము, ''నేను త్రాడును చూస్తున్నాను''' అని చెప్పినట్లుగా ఉంటుంది. ఒక బిచ్చగాడు రాజును చూశాడు. రాజును చూచిన మాత్రం చేతనే రాజు కూర్చున్న సింహాసనం, రాజ లాంఛనాలయిన ఛత్ర చామరాలు, హంగులు, రాజ్యము అన్నింటినీ దర్శించినంత మాత్రం చేతనే అతడు రాజు అయిపోతాడా? తన భిక్షుక రూపాన్ని

పరిత్యజించి, రాజసింహాసనాన్ని అధిష్ఠించి, అధికారాన్ని వినియోగించినప్పుడే రాజు అవుతాడు. లేకపోతే రాజ ద్వారం దగ్గరే రాజభటులచేత బయటికి గెంటివేయబడతాడు. అలాగే ఆత్మ స్వరూపానికి సాక్షిగా ఉన్న నేను, మిథ్యా స్వరూపమున నా సాక్షిత్వాన్ని అనగా అహం ప్రత్యయాన్ని వీడకపోతే ఆత్మ దర్శనం నిజమైన అర్థంలో కానట్లే.

సారాంశము ఏమిటంటే - గ్రంథాధ్యయనము వల్లనే వాసనాక్రమమయి మనోభ్రాంతి నశించటం అసంభవం. అది గుఱ్ఱమునకు కొమ్ములు మొలిపించటం వంటిది. కాగితం మీద గీసన సొరకాయ బొమ్మ వంటిది. చిత్రములో నుండి, అన్నముతో క్షుద్బాధ తీర్చుకో జూచుట వంటిది. సమర్తాడని బాలిక పెండ్లాడి, వివాహమహోత్సవాన్నే దాంపత్య సుఖానుభవమని తలపోయటం వంటిది. మేక మెడ చన్నుల నుండి పాలు పితుకుట వంటిది.

కొన్ని వేదాంతయుక్తులను కూడబెట్టుకొని, పరమ శుష్కమైన వేదాంత వాదములను వినిపించినంత మాత్రాన ముక్తి రాదని సీ.రా.సం. అనే వేదాంత గ్రంథంలో చెప్పబడింది. ఆత్మానుభవ మును పొందినవారు తమ అనుభవాన్ని గూర్చి మాట్లాడరు. మాట్లాడినవారు అనుభవము పొందినవారు కారు.

ఆత్మ నెఱిగిన జ్ఞానికి దృగ్గోచరమయ్యే సమస్తమూ ఆత్మగా, స్వరూపముగా అనుభవగోచరమవుతుంది. అట్టి వానికి జ్ఞాన జ్యోతి రూప చిద్గగనమండల సామ్రాజ్యముపై ఏకచ్ఛత్రాధిపత్యము లభించి వాని చూపు ప్రసరించినంత మేరగల ప్రతి దాని పైన

అధికారము నెఱపే శక్తి ప్రాప్తమవుతుంది. (గు.వా.కో. 873) ఆత్మానుభవముగల జ్ఞానికి మనోభూమికలోని ప్రేమానుభూతియే కాక, పంచేంద్రియముల ద్వారా కూడా (చూచుట, వినుట, తినుట, వాసన చూచుట, మరియు తాకుట ద్వారా కూడా) ఆనంద స్వరూపమను ప్రేమ యొక్క అనుభూతి కలుగుతుంది. (గు.వా.కో. 655). జ్ఞాని యొక్క పాదధూళి సోకిన మాత్రాన సకల చరా చరములు పావనములౌతాయి. జ్ఞాని యొక్క దేహమును దర్శించిన జనులు పాప విముక్తులవుతారు. జ్ఞానిని ఉపాసించి, ఆయన అనుగ్రహమును పొందిన భక్తులకు ముక్తి కరతలామలక మవుతుంది. (సీ.రా.సం. 3-187). జ్ఞానిసన్నిధిలో ఎల్లరకు అప్రయత్నంగా పరిపూర్ణ చిత్తశాంతి లభిస్తుంది. (కె.యస్.గారి సంస్మరణాంజలి పే. 37) ఆ సన్నిధి మాహాత్మ్యము వలన ఆగర్భ శత్రువులైన ప్రాణులు సయితం వైరము విడిచి, సఖ్యతతో మెలుగుతాయి.

శాస్త్రముల నుండి లభించిన పరోక్ష జ్ఞానముతో తనను తాను మహా జ్ఞానవంతుడునని భ్రమించి, తృప్తి పడటం జనుపాండు పుట్టు గ్రుడ్డి వ్యర్థముగా పలు ఊహలలో తేలుతున్నట్లుంటుంది. కాబట్టే, సాధకుడయినవాడు శాస్త్ర చర్చలకు పరిమితం కాకుండా, గురూపదిష్ట మార్గంలో ఉపాసన చేయాలని రమణ గీతా ప్రారంభంలోనే నొక్కి వక్కాణించటం జరిగింది. అప్పుడే విషయములను గ్రహించి విషయినీ అలాగే గ్రహింపబడే విషయములనూ రెంటినీ ఆత్మ స్వరూపముగా చూపే జ్ఞానము ప్రకాశిస్తుంది. అపరోక్ష జ్ఞానము అనుభూతమవుతుంది.

## Stay Humble: Don't Ask God for Anything

Dr. K. Subrahmanian

Bhagavan always said that Arunachala is an extraordinary hill; it is magnetic. Once you see it, or once you think of it, it will keep dragging you to it till your mind becomes as still as the hill itself. He doesn't say, till all your problems are solved! About prayer, Bhagavan says, "Your prayer is answered today. Tomorrow it may not be answered. Does it mean that God is useless? Does it mean that he listens to your prayers only occasionally? In this respect, remember, he knows what is best for you." Bhagavan said when you pray for something, you may get it or you may not get it. He said if your prayers are not answered, it is also because of God's grace. When I fall ill, you pray for my recovery; when I recover, you say that you are grateful to God for my recovery. But if every prayer is answered, then there will not be any death in this world. One day or the other, your prayer will not be answered. On that occasion, you will say that God was not kind, God was not gracious.

Praying is a good thing; it makes you humble. But the better thing is not to pray for anything. Bhagavan said that Arunachala is extraordinary because you don't have to pray to God for anything. When I have a desire, I pray for it, and then I may get it. Again, the next day, I want something else. This goes on and on. When I want something, I have to work for it, and there will be many obstacles, and in the process, there will be many difficulties

- so much frustration and anger. Bhagavan asks, “Where is the limit to these desires? Is there any end?”

*Aasaaretada vastabhu bhagatapaste kaamaanaan parupaarakaama arepravanaari.*

*Aashas*, or desires, like the ocean, are limitless. There is no end to desires. If you want to end them, you must pray to the person who has no desires of any kind, whatsoever – *kaamarepravanaari*. That is, we bow to Amba or Parvati.

Bhagavan says that there is one thing that Arunachala will give you, and that is a state where you will not ask for anything; you will accept everything as his grace. That is the state of a *sthitapragnya*. That is the state where one is free from *sukha* and *dukha*. It is a state where there is no *raaga* or *dwesha*. Krishna says in the *Gita,*

*duhkhesvanudvignamanahsukhesuvigatasprhahveeta raga bhayakrodhahsthitadhirmunirucyate. (Gita 2.56)*

Who is a *stithapragnya*?

*Duhkhesvanudvignamanah:* One who is not upset by sorrow.

*Sukhesuvigatasprhah:* One who is not affected by happiness.

*Veeta raga bhayakrodhah:*One who is free from all attachments, from fear (*bhaya*) and anger (*krodha*).

